ఆకాశవాణి హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 30.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు నుంచి మన దేశంలో నాలుగు రోజుల పాటు అధికారిక పర్యటన జరుపుతారు.
2. మన విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ రేపు వాషింగ్టన్ లో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ తో సమావేశమౌతారు.
3. ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తికి ప్రతిష్టాత్మక దాదా సాహేబ్ ఫాల్కే పురస్కారాన్ని ప్రకటించారు. వచ్చే నెల జరిగే 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేస్తారు.
4. భారత బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో క్రికెట్ టెస్ట్ లో ఈరోజు ఆట నాలుగవ రోజున బంగ్లాదేశ్ మూడు వికెట్ల నష్టానికి నూట ఏడు పరుగులతో మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ తిరిగి ప్రారంభించింది.

**JAMAICA PM-VISIT:**

జమైకా ప్రధానమంత్రి డాక్టర్ అండ్రూ హోల్నెస్ ఈరోజు నుంచి మన దేశంలో నాలుగు రోజుల పాటు అధికారిక పర్యటన జరుపుతారు. ఈ ఉదయం న్యూ ఢిల్లీ చేరుకున్న జమైకా ప్రధానమంత్రికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఘన స్వగతం పలికారు. జమైకా ప్రధానమంత్రిగా ఆయన మన దేశాన్ని సందర్శించడం ఇది మొదటిసారి. అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమైకా ప్రధానమంత్రి బహుళపక్ష సమావేశాల సందర్భంగా పలుమార్లు కలుసుకున్నారు. తన పర్యటన సందర్భంగా డాక్టర్ హోల్నెస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రతినిత్యం స్థాయి చర్చలు జరపడంతో పాటు మన రాష్ట్రపతిని, ఉపరాష్ట్రపతినే కలుసుకుంటారు. మన దేశంలో ఇతర ప్రముఖులను కూడా కలుసుకుని ఆయన వాణిజ్య పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశం అవుతారు. జమైకా ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా అనేక అవగాహన పత్రాలపై సంతకాలు జరగనున్నాయి

**REV. JAISHANKAR – US:**

**మన విదేశీ వ్యవహారాల మంత్రి** S Jaishankar రేపు వాషింగ్టన్ లో అమెరికా విదేశాంగ మంత్రి **Antony** Blinkenతో సమావేశమౌతారు. Ukraine యుద్ధం, పశ్చిమాసియా సంఘర్షణతో సహా అనేక అంతర్జాతీయ అంశాలపై వారు చర్చిస్తారు. నిన్న అమెరికా చేరుకున్న Dr. Jaishankar biden ప్రభుత్వంలో ఇతర మంత్రులు, ఉన్నతాధికారులను కూడా కలుసుకుంటారు. అమెరికాలో మేధో సంస్థల ప్రతినిధులతో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

**PM - CREATE IN INDIA:**

మారుతున్న ఈ కాలంలో గేమింగ్ , యానిమేషన్, రీల్ మేకింగ్ , ఫిల్మ్ మేకింగ్ పోస్టర్ మేకింగ్ వంటి నైపుణ్యాలు ముందుకు వస్తున్నాయని , ప్రతిభను, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి సమాచార , ప్రసార మంత్రిత్వ శాఖ 'క్రియేట్ ఇన్ ఇండియా ' అనే ఇతివృత్తంతో 25 సవాళ్లను ప్రారంభించిందని ప్రధానమంత్రి చెప్పారు. భారత్ లో ఉన్న సృజనాత్మక ప్రతిభ గురించి ప్రస్తావిస్తూ నిన్న ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రధానమంత్రి క్రియేటర్లు ఈ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వేవ్స్ ఇండియా డాట్ ఓఆర్జి అనే వెబ్సైట్ను సందర్శించి ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. అంతకుముందు క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్ వన్ సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో ఈ ఏడాది ఆగస్టు 22వ తేదీన ప్రారంభించారు.

**J&K - POLL ARRANGEMENT:**

జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో మూడ వ విడతకు రంగం సిద్ధమైంది. ఎన్నికల ప్రచారం నిన్న సాయంత్రం ముగిసింది. అక్టోబర్ ఒకటో తేదీన 40 శాసనసభ నియోజకవర్గాల్లో చివరి దఫా పోలింగ్ జరగనున్నట్లు ఆకాశవాణి జమ్మూ విలేఖరి తెలియచేస్తున్నారు. ఈ నలభై స్థానాల్లో 24 స్థానాలు జమ్మూలోనూ, 16 ఉత్తర కాశ్మీర్లోను ఉన్నాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతున్నాయి. మొదటి విడతలో 61 శాతం పోలింగ్ నమోదు కాగా, రెండో విడతలో 56 శాతం పోలింగ్ నమోదయింది. హర్యానా ఎన్నికలతో కలిసి అక్టోబర్ 8వ తేదీన ఒకే సారి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.ప్రధానంగా భారతీయ జనతా పార్టీకి కాంగ్రెస్ మధ్య

జమ్ములోనూ ఇండీ కూటమి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జమ్మూ కాశ్మీర్ పీపుల్ కాన్ఫరెన్స్ అభ్యర్థుల మధ్య కాశ్మీర్లోను పోటీ నెలకొంది. కాంగ్రెస్, బిజెపి, NC కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. మాజీ కాంగ్రెస్ నాయకుడు గులాం నబి ఆజాద్ కు చెందిన డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ కూడా ఈసారి ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలబెడుతోంది.

**MITHUN-DADASAHEB PHALKE AWARD:**

**ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి**కి ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని ప్రకటించారు. వచ్చే నెల జరిగే 70వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేస్తారు. సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయం ప్రకటిస్తూ కోల్కతా వీధుల నుంచి హిందీ చలన చిత్ర శిఖరాల వరకు మిథున్ ప్రయాణం అనేక తరాలకు స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. భారతీయ చలన చిత్ర రంగానికి ఆయన అందించిన వి శిష్ట సేవలకు గుర్తింపుగా సాహెబ్ ఫాల్కే ఎంపిక సంఘం ఈ పురస్కారాన్ని ప్రకటించిందని ఆయన చెప్పారు. 74 సంవత్సరాల మిథున్ చక్రబోర్తి నట జీవితం మృణాల్ సేన్ దర్శకత్వం వహించిన మృగయా చిత్రంతో ప్రారంభమైంది. ఈ ఏడాది జనవరిలో పద్మ భూషణ్ అందుకున్న మిథున్ కి అంతకు ముందు మూడు జాతీయ చలనచిత్ర పురస్కారాలు లభించాయి. 1989 లో ఒకే ఏడాది లో అత్యధికంగా 19 చిత్రాలు రిలీజ్ చేసి మిథున్ స్థాపించిన లిమ్కా రికార్డు ఇప్పటికీ రికార్డ్ గానే కొనసాగుతోంది.

**SENSEX (EARLY)**

స్టాక్ మార్కెట్లలో ఈ ఉదయం లావాదేవీలు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ప్రాంతీయ మార్కెట్లలో ధోరణికి స్పందనగా Sensex, Nifty సూచీ ఈ ఉదయం తగ్గుదల చూపాయి. Sensex 667 pointలు అంటే 0.78 శాతం తగ్గి, 84,905.29 వద్ద నిలిచింది. Nifty 214 పాయింట్లు అంటే 0.82 శాతం తగ్గి, 25,965 వద్ద నిలిచింది.

**BIHAR FLOOD: బీహార్ లో** Kosi, Gandak, Bagmati, Mahananda Kamal Balan నదులు ఉప్పొంగడంతో 100 కి గ్రామాలు ముంపునకి గురయ్యాయి. కోసి, గండక్ ఆనకట్టల్లో వరద నీరు విడిచి పెట్టడంతో Supaul, Saharsa, Araria, Kishanganj, Madhubani, West Champaran, East Champaran Gopalganj జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. 16 జిల్లాలో నాలుగు లక్షల మంది ఇక్కట్ల పాలయ్యారు. Kosi ప్రాంతంలో భారత nepal సరిహద్దు ప్రాంతంలో రైలు సేవలు ప్రభావితమయ్యాయి. బీహార్ లో వరదల పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని విధాల సహాయం

అందిస్తానని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. బీహార్ లో వరద పరిస్థితిని నిన్న కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద రాయ్ పట్నాలో సమీక్షించారు.

**IMD WEATHER:**

దేశం ఈశాన్య ప్రాంతాల్లో రానున్న నాలుగైదు రోజుల్లో అక్కడక్కడ భారీ వర్షాలు అతిభారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది తమిళనాడు కేరళలో ఈరోజు అస్సాం మేఘాలయ నాగాలాండ్ మణిపూర్ మిజోరం త్రిపుర అరుణాచల్ ప్రదేశ్ లో ఈ వారం అంతా అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ  హెచ్చరించింది అయితే దేశంలో వాయువ్య మధ్య ప్రాంతాల్లో మాత్రం వర్షం ఎక్కువగా కురిసే అవకాశం లేదు.

**NEPAL FLOOD**

నేపాల్ లో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల   వల్ల వరదలు కొండ చరియలు విరిగిపడడంతో 192 మంది మరణించారు మరో 30 మంది ఆచూకీ లేకుండా పోయారు ప్రకృతి వైపరీత్యాల వల్ల 194 మంది గాయపడ్డారని నేపాల్ హోం మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఇంతవరకు 4500 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు గాయపడిన వారికి వరద బాధితులకు సహాయ సామాగ్రిని అందిస్తున్నారు.

**SC- RG KAR HEARING:**

కోల్కతాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్య కేసు పై సుప్రీంకోర్టు తన విచారణను ఈరోజు పున ప్రారంభిస్తుంది. కోల్కతాలోని ప్రభుత్వ ఆర్ జి కార్ వైజ్ ఆసుపత్రిలో ఈ సంఘటన జరిగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ అధ్యక్షతన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం సెప్టెంబర్ 30వ తేదీన స్వచ్ఛందంగా ఈ కేసుపై విచారణ చేపడుతుందని సుప్రీంకోర్టు వెబ్సైట్లో పేర్కొన్నారు. గతవారం జస్టిస్ జేబీ పార్దివాల, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ఈ ధర్మాసనం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు విచారణను ఈరోజుకి వాయిదా వేసింది. ఆర్ జి కార్ ఆస్పత్రిలో జరిగిన ఈ సంఘటన దేశ వ్యాప్తంగా డాక్టర్ల భద్రత గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తిందని అంటూ ఒక జాతీయ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి డాక్టర్ల భద్రతకు సంబంధించిన సిఫారసులు చేసేలాగా చర్య తీసుకోవాలని ఆదేశించింది.

**PM-KHARGE**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోగ్య పరిస్తితి గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు వాకబు చేశారు. జమ్మూ కాశ్మీర్ లోని కథువా జిల్లాలో ఎన్నికల సభలో మాట్లాడుతూ ఖర్గే అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. జమ్మూ కాశ్మీర్ శాసన సభ ఎన్నిక ల ప్రచారంలో చివరి రోజున ఖర్గే, వేదిక పైన అపస్మారక స్తితికి చేరుకున్నారని, అక్కడే ఆయనకి ప్రాధమిక వైద్య పరీక్షలు నిర్వహించారని ప్రధానమంత్రి కార్యాలయం తెలియచేసింది.

**DAY CRICKET:**

భారత బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో క్రికెట్ టెస్ట్ లో ఈ రోజు ఆట నాలుగవ రోజున బంగ్లాదేశ్ మూడు వికెట్ల నష్టానికి నూట ఏడు పరుగులతో మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ తిరిగి ప్రారంభించింది. కాన్పూర్ లో జరుగుతున్న ఈ మ్యాచ్ లో రెండు, మూడు రోజుల ఆటను వర్షం కారణంగా రద్దు చేశారు.

**HOCKEY - JUNIOR WOMEN CHAMPIONSHIP:**

హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్షిప్ పోటీల 14వ సంచిక ఈరోజు జార్ఖండ్ లోని రాంచీలో ప్రారంభమవుతుంది. 26 జట్లు ఈ టోర్నమెంట్లో పోటీ పడుతున్నాయి. ప్రతి పూల్లో అగ్రస్థానంలో ఉండే జట్లు క్వార్టర్ ఫైనల్స్ కి అర్హత సంపాదిస్తాయి. అక్టోబర్ 7వ తేదీన క్వార్టర్ ఫైనల్స్ అక్టోబర్ 9వ తేదీన సెమీఫైనల్స్ జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 10వ తేదీన జరుగుతుంది.

**ANKIT DP-I 30.09.2024**

**DAY JAMAICA PM-VISIT**

**Prime Minister of Jamaica Dr. Andrew Holness arrived in New Delhi this morning on a four day official visit to India. Union Minister of State for Finance Pankaj Chaudhary received him at the airport. This is the first visit of Mr Holness to India and also the first ever bilateral visit of a Prime Minister of Jamaica to India.** Earlier, Prime Minister Narendra Modi and the Jamaican Prime Minister have met several times on the sidelines of multilateral meetings. **During the visit, Dr Holness will hold delegation level talks with Prime Minister Modi tomorrow and call on the President and the Vice President.** The visit will also provide an opportunity to him to meet with other dignitaries and interact with trade and industry leaders. A number of MoUs are expected to be signed during the visit giving a fillip to bilateral cooperation. India and Jamaica share strong historical and cultural linkages, reflected in their shared colonial past, values of democracy and freedom, and passion for cricket. This visit is expected to bolster bilateral relations, enhance economic cooperation, and solidify the longstanding bonds between Jamaica and India.